


# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం / 11 మే / 2025 / పేజీలు 04



### మధ్యవర్తిత్వం, రాజీమార్గం ద్వారా

## వివాదాల పరిష్కారం

**- తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,మే 10, సూర్య మేజర్ న్యూస్ :**

మధ్యవర్తిత్వం, రాజీమార్గం ద్వారా వివాదాలను పరిష్కరించేందుకు కమ్యూనిటీ మెడిటేషన్ సెంటర్ల ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. వి. రమేష్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్.పి. డి.వి. శ్రీనివాస్ రావు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ – ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా న్యాయమూర్తులు యువరాజా, అనంతలక్ష్మి, అజయ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాపర్తి రవీందర్ లతో కలిసి కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ నిర్వహణపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జడ్జ్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా ఇరు వర్గాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో మధ్యవర్తిత్వ కేంద్రం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.

మిగితా... 2లో

## ఊరెళ్ళి పో (ఇంది ) తోంది !



**- మారిన జీవన శైలి**
**- కనుమరుగైతున్న గ్రామాల ఆనవాళ్లు**

**భీమిని,మే10,సూర్య మేజర్ న్యూస్**

ఊరు అక్షరాలు రెండే అందులో లెక్క లేని అనుభూతులు కొందరు మనుషులు, కొన్ని ఇండ్లు , మాత్రమే అనుకుంటే పొరపాటే ఊరిలో ఉండే ప్రతిచెట్టు ,ప్రతిరాయితో అనుబంధాలు ముడిపడి ఉంటాయి,బందుత్యం లేకున్న వరుసలతో పిలిచే పిలుపులు, మనిషి కష్ట సుఖాన్ని కండ్లను చూసి సహాయం చేసే చేతులు,పైసా సహాయం చేయకున్న , కష్టాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇచ్చే మాటలు , నువ్వు ఎదుగుతూ ఉంటే ఈర్ష్య లేని మురిసిపోయే కల్మశం లేని మనుసులు, ఇంకా ఎన్నో అవి ఇప్పుడు లేవు ఇంకా ఎన్నో మాయం అయిపోతున్నాయి, ఊరెళ్ళి పో (ఇంది)తోంది.ఒక్కప్పుడు రాత్రి పన్నెండు అయినా పది మంది పోగై కష్టసుఖాలు పంచుకునే వారు ఇప్పుడు గ్రామాలలో పొద్దు పోయిండటేనే ఇంటి తలుపులు మూసుకు పోతున్నాయి.

( మిగితా... 2లో )

**ఉత్సాహంగా**

## సాగిన నడక పోటీలు

**- వనం లో మనం ఆరోగ్యం కోసం నడక పోటీలు - ప్లాంటేషన్ మేనేజర్ శ్రీవాణి**

**బెల్లంపల్లి, మే 10, సూర్య మేజర్ న్యూస్:**

ఆరోగ్యం కొరకు నడక ఎంతో ఉపయోగపడుతుందని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ కాగజ్ నగర్ డివిజనల్ మేనేజర్ శ్రీవాణి అన్నారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా బెల్లంపల్లి పట్టణం మండలంలోని పాత బెల్లంపల్లి నీలగిరి ప్లాంటేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన ఐదు కిలోమీటర్ల నడక పోటీలను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చని చెట్ల మధ్య నడక పోటీలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. ఈ నడక పోటీలకు పాత బెల్లంపల్లి సోమగూడెం ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. ఈ నడక పోటీల్లో ఎస్ కిరణ్ (ప్రథమ), అఖిల్ (ద్వితీయ), జపం తిరుపతి (తృతీయ) లు విజేతలు గా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్లు మీ సునీత (బెల్లంపల్లి రేంజ్), గోగు సురేష్ కుమార్ (మంచిర్యాల రేంజ్), ఎడ్ల లక్ష్మణ్ కాగజ్నగర్ రేంజ్ డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ జె. నరేష్, మాజీ సర్పంచ్ జంగపల్లి రామస్వామి, నాయకులు కందుల సదానందం, మేకల పవన్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.



### అప్రజల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ

## ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నది

**- జిల్లాలో పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు - సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, పోలీస్ శాఖ,ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలి-జిల్లా ఎస్పీ**

**కాగజ్నగర్ ,మే 10, సూర్య మేజర్ న్యూస్:**

దేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని, ప్రజల రక్షణకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని ప్రధాన బస్టాండ్ లు, రైల్వే స్టేషన్, ప్రధాన రహదారులలో, రద్దీ గల ప్రాంతాలలో, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్ తో, ప్రత్యేక బలగాలతో ముమ్మర తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉదయం, సాయంత్రం వాహనాల తనిఖీ, అనుమానస్పద వ్యక్తులను గుర్తించి, విచారించటం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలి. ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, దేశ భద్రత, సున్నితమైన అంశాలపై పోస్ట్ చేసే ముందు జాగ్రత వహించాలని, అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్‌లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీస్ శాఖ, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలని ఎస్పీ తెలిపారు.



### యుద్ధంలో సైన్యం, ప్రజలు క్షేమంగా

## ఉండాలని పూజలు

**- ఆపరేషన్ "సింధూర్"తో పహల్గాం అమరులకు నివాళి - హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు**
**- మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం**

**బెల్లంపల్లి,10మే,సూర్య మేజర్ న్యూస్**

భారత్ – పాకిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో దేశ సైనికులకు, వీర జవాన్లకు, ప్రజలకు ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకూడదని,యుద్ధంలో భారత్ విజయం సాధించాలని,ఆపరేషన్ సింధూర్ సక్సెస్ కావాలని బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం సుర్జాపూర్ గ్రామంలోనీ ఆంజనేయ స్వామి ఆలయంలో బిజెపి మండల అధ్యక్షులు రామయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పూజారి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



కొయ్యల ఏమాజి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాకిస్తాన్‌కు చెందిన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థలకు చెందిన తీవ్రవాదులు భారత దేశానికి చెందిన హిందువులను ప్రత్యేక లక్ష్యంగా చేసుకుని అమాయకులను వారి భార్య, కుటుంబ సభ్యుల ముందే విచక్షణ రహితంగా కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. భర్తల్ని చంపి మహిళల సింధూరాన్ని దూరం చేయడాన్ని ప్రతి భారతీయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీర్ణించుకోలేదని అన్నారు.దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని మోడీ హెచ్చరించినట్లుగానే ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్ పై యుద్ధం ప్రకటించారని అన్నారు.ఈ యుద్ధంతో చనిపోయిన కుటుంబాలకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ యుద్ధంలో భారత్ విజయం సాధించాలని, ఆర్మీ జవాన్లకు,భారత సైన్యానికి, దేశ ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదని దేవున్ని మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాకిస్తాన్ అమాయక ప్రజల పై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపర్చాలని, ఆయన నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుందని తెలిపారు. పాకిస్తాన్ టెర్రరిస్టులు భారత్ జోలికొస్తే మోదీ మిమ్మల్ని బలి తీసుకున్న ఇస్తారని హెచ్చరించారు. మోడీకి, వీర జవాన్లకు 140 కోట్ల మంది ప్రజల మద్దతు ఉందని తెలిపారు. ఆలయంలో పూజ చేసిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మే 20 కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

**రామకృష్ణాపూర్, మే 20, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సిహెచ్ పిలో శనివారం సిఐటియు పిట్ సెక్రటరీ ఆయుధాల.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృత్తి



సంఘాల రాష్ట్ర నాయకులు పైళ్ళ.ఆశన్న కార్మికులను కలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల మే 20 జరిగే కార్మికుల సార్వత్రిక సమ్మెను సింగరేణి కార్మిక వర్గం అంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క సమావేశానికి హాజరైన అయినా వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పైళ్ళ.ఆశన్న మాట్లాడుతూ 11 సంవత్సరాల కేంద్ర బిజెపి మోడీ సర్కార్ 29 కార్మిక చట్టాలు రద్దుచేస్తూ నాలుగు కోడ్స్‌గా మార్చారని

( మిగితా..2లో )

### మధ్యవర్తిత్వం, రాజీమార్గం ద్వారా

# వివాదాల పరిష్కారం

### - తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్

**మొదటి పేజీ తరువాయి...**

కేరళలో ప్రారంభమైన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో చిన్నచిన్న కుటుంబ, ఇతర తగాదాలను కమ్యూనిటీ పెద్దల సమక్షంలో చర్చించుకుని రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడంతో ఇరు పార్టీలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని, రాబోయే తరం ఎలాంటి తగాదాలు లేకుండా తయారు కావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సయోధ్యతో రాజీమార్గం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడంతో పోలీస్ స్టేషన్లు, న్యాయస్థానాలలో కేసులు తగ్గుతాయని అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కూడా వేరువేరు కమ్యూనిటీ కేంద్రాల ద్వారా సమస్యలను పరిష్కరిస్తూ విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నిజామాబాద్, కామారెడ్డిలలో ఈ సెంటర్లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 10వ మధ్యవర్తిత్వ కేంద్రం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. 2023లో కమ్యూనిటీ మీడియేషన్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని, ప్రస్తుత కాలంలో వివాహ బంధాల మధ్య మనస్పర్థలు ఏర్పడి విచ్ఛిన్నం అవుతున్నాయని,ఈ సమస్యలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.చిన్న చిన్న వివాదాలతో నెలకొన్న సమస్యలను మీడియేషన్ సెంటర్ ద్వారా పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మీడియేషన్ సెంటర్ ద్వారా సమస్యల పరిష్కారానికి పలు కమ్యూనిటీల సభ్యులు ముందుకు రావాలని, వారికి 3 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి మాట్లాడుతూ రాజీ చేసుకుని తగాదాలను పరిష్కరించుకోవడం వలన పెద్ద గొడవల నుండి బయటపడవచ్చు అని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో కొనసాగుతున్న కేంద్రాల ద్వారా అనేక సమస్యలు పరిష్కరించబడుతున్నాయని తెలిపారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వ కేంద్రం కొరకు జిల్లాలోని 17 మండలాలలో 180 మందిని గుర్తించడం జరిగిందని తెలిపారు. కోర్టు ఖర్చుల గురించి కక్షిదారులు ఇబ్బందులు పడుతున్నారని, అటువంటివి లేకుండా ఉచిత న్యాయం అందే విధంగా 2023లో తీసుకువచ్చిన మీడియేషన్ చట్టం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గిరిజనుల కోసం జల్ జంగల్ జమీన్ లక్ష్యంగా కొమురం భీం నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని, భీమ్ స్ఫూర్తిగా జిల్లాలో మీడియేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మధ్యవర్తిత్వ కేంద్రం ప్రజా ప్రయోజనకరంగా ఉంటుందని, ఇప్పటికే గిరిజనులలో రాయి సెంటర్లు అందుబాటులో ఉన్నాయని, వాటికి కొనసాగింపుగా మధ్యవర్తిత్వ కేంద్రాలు పని చేయడం మరింత ఉపయోగకరమని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలో ఇప్పటికే మధ్యవర్తిత్వం కొనసాగుతుందని, జిల్లాలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులలో అనేక మంది వయోవృద్ధులు తమను పిల్లలు చూడడం లేదని దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి వారి కోసం మధ్యవర్తిత్వ కేంద్రాలు ఎంతగానో పని చేస్తాయని తెలిపారు.

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ – ఉట్నూరు ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన సంస్కృతిలో ఎన్నో సంవత్సరాలనుండి సర్ మేడిలు, మేడిలు, రాయి సెంటర్లు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం పెరుగుతున్న అవసరాల దృష్ట్యా మధ్యవర్తిత్వ కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు.

ఎస్. పి. మాట్లాడుతూ మధ్యవర్తిత్వ కేంద్రాలకు సహాయ సహకారాల కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారా ఉచిత సేవలు అందించడం జరుగుతుందని, సమస్య పరిష్కారానికి తక్కువ సమయం పడుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అంతకుముందు జిల్లాకు చేరుకున్న తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జడ్జ్ కు జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికి వందేమాతర గీతాలాపన అనంతరం పహల్గాం బాధితులకు నివాళిగా 2 నిమిషాలు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ యువ రాజా, జూనియర్ సివిల్ జడ్జిలు అనంతలక్ష్మి, అజయ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఎస్. డి. పి. ఓ. చిత్తరంజన్, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఊరెళ్ళి పో (ఇంది ) తోంది !

### - మారిన జీవన శైలి
### - కనుమరుగైతున్న గ్రామాల ఆనవాళ్లు

మొదటి పేజీ తరువాయి..



టి వి లు సెల్ ఫుండ్లుబి జీ గాఉంటున్నాయి, అవసరం లేనిదే పలకరిపే భాగ్యం మైనది, పరాయి మనుషుల సంగతి అటు ఉంచితే ఇంట్లో లే మాట్లాడుకోవటం చాలావరకు తగ్గి పోయింది, పల్లెల్లో సైతం ఈర్ష ధ్యేశాలు పెరిగి పోయాయి, పల్లె జీవితం, సరళమైన మరియు ప్రకృతితో అనుసంధానించబడ ఉంటుంది. పల్లెలు నగరాల వలె కాదు, ఇక్కడ ప్రజలు ప్రశాంతంగా మరియు స్వేచ్ఛగా తమ జీవితాలను గడుపుతారు అని గతం లో పేరుండేది, పల్లె యొక్క పచ్చని వాతావరణం, స్వచ్ఛమైన గాలి మరియు సహజ సౌందర్యం ప్రజలకు ప్రశాంతమైన మరియు ఉల్లాసమైన వాతావరణాన్ని ఒక్కప్పుడు అంది చేవి అవీ ఇప్పుడు ఉన్నాయా..?.పచ్చనైన పాడిపంటలు తగ్గాయి,చల్ల గాలికి పరవశించే పువ్వులు ఆ నవ్వులు లేవు కోయిల కూతలు లేవు అరుగు మీద ఆడంగుల ముచ్చట్లు లేవు ఊరికంటూ కట్టుబాట్లు లేవు ఐకమత్యపు ఛాయలు లేవు ఎవరికివారే యమునా తీరే. గ్రామాల్లో తాగి ఊగే



వారి సంఖ్య పెరిగి పోతూ ఉంది, గతంలో పేద్దలంటే బాయం, భక్తి ఉండేది, ఇప్పుడు అవేమిలేవు .. అంతా మారిపోయింది అప్పటి అనుభూతులను పొందివారు ఇప్పుడు గుర్తు చేసుకొని కండ్లకు నీళ్ళు తీసుకునే వారు ఉన్నారు. పిండి కారం రుబూకుందుకు రోళ్లు.. దాన్యం దంచుకునే టందుకు రోకండ్లు ..రొట్టెల కు పెనం ఇప్పుడు లేవు. అప్పటి ఆటలు : పల్లెల్లో కాలక్షేపానికి గతంలో అష్టాచమ్మా.. తొక్కుడు బిళ్ళ.. చిర్రగోనే దాగుగు మూతలు, దొంగా పోలీస్.. ఇవ్వన్నీ ఉండేవి కాల క్షీపానకే కాకుండా వ్యాయామంగా ఉపయోగ పడేవి. పిల్ల మెదడు షార్ప్‌గా ఉండేందుకు కొన్ని ఆటలు ఉపయోగ పడేటివి. ఇప్పుడు సర్వఆటలకు సెల్ ఫోన్ ఒక్కటే సాదానం అయినది. సలహాల్ను ఇచ్చే వారు లేరు,తీసుకునేవారు లేరు. పల్లెల్లో గతంలో కష్టం సుకం చెప్పుకు నెందుంకు పెద్దరికం వహించే వారు, సలహాలు సూచనలు ఇచ్చేవారు ఉండేవారు ఇప్పుడు లేరు, నాడు పల్లెల్లో నాటకాలు,బాగోతాలు రామాయణం, హరికథలు ఉండేవి. ఇప్పుడు అన్నిటికీ టివి ఒక్కటే అందులో వచ్చే సీరియల్‌లు, ఇంకా సినిమాలు, వెబ్ సిరి స్‌లు మార్పు పల్లెలలో ఒక్క విషంలోనే కాదు అనేక రంగాలలో స్పష్టంగా మార్పులు ఏర్పడుతున్నాయి. రానురాను గ్రామాలలో మార్పు అన్నిటి పై ప్రభావం పడుతోంది.



# మే 20 కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

**మొదటి పేజీ తరువాయి...**

వాటిని వ్యతిరేకిస్తూ, కనీస వేతన చట్టం అమలు, 8గంటల పని దినం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికనకు వ్యతిరేకంగా జరుగు సార్వత్రిక సమ్మెలో రైతు మృతి సంఘాల వారితోపాటు పెద్ద ఎత్తున అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో జరుగు సమ్మెలో సింగరేణిలోని ప్రతి కార్మికుడు పాల్గొనాలని ఆశయ్య పిలుపునిచ్చారు. అనంతరం బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి మాట్లాడుతూ సింగరేణి సంస్థకే కొత్త బావులు కేటాయించాలని వేలంపాట వేసే విధానం కేంద్ర ప్రభుత్వ వెంటనే వెనక్కి తీసుకోవాలని శ్రావణపల్లిని సింగరేణి సంస్థకే ఇవ్వాలని ఓపెన్ కాస్ట పేరుతో సింగరేణిని అమ్మితే సింగరేణి కార్మిక వర్గం తీవ్రంగా పోరాడుతుందని కేంద్ర ప్రభుత్వం వెంటనే సింగరేణి ప్రైవేటీకరణ ఆపాలని సందర్భంగా డిమాండ్ చేశారు. కొత్త లేబర్ కోడ్స్ లో పర్యవేక్షణ అధికారులకు అధికారాలు తగ్గించారని, హాయ్ రా అండ్ ఫైర్ విధానాన్ని ప్రవేశపెట్టి ఎప్పుడైనా కార్మికులను తీసివేసే విధానాన్ని తీసుకు వస్తున్న విధానాలను కార్మిక వర్గం అంతా ఏకధాటిగా వ్యతిరేకించాలని కార్మిక సంఘాలు ఇచ్చే పిలుపుల్లో సమ్మె రోజున పాల్గొని పలు నిరసనలు తెలుపాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ట్రెజరర్ వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, పంగ.మల్లేష్, ఎండి అమీర్, జోరుక వెంకటేష్ వర్కింగ్ కమిటీ మెంబర్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంను విజయవంతం చేయండి

### - కాంగ్రెస్ మండల కన్వీనర్

**చింతలమానేపల్లి,మే 10,సూర్య మేజర్ న్యూస్**

మండలం డబ్బా గ్రామంలో 12- 5- 2025 సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క రానున్నారని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఉమా మహేష్ తెలిపారు. డబ్బా గ్రామంలో ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అడవి బిడ్డల ఆరాధ్య దైవం గిరిజన హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా గౌరవ తెలంగాణ రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ పంచాయతీరాజ్ శాఖ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క విశిష్ట అతిథిగా , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ రానున్నారని చింతలమానేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుల్కారి ఉమా మహేష్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని బెజ్జూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడప విశ్వేశ్వర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి మహేష్, నాయకులు



జునుగారి శేఖర్, కోండు శంకర్ ,దుర్గం రవి, విజయ్, కొంపరి శంకర్, తూమ్మడే అశోక్, బుర్కుట్ వెంకన్న, డబ్బా గ్రామ ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న: పాండురంగ

**కాగజ్నగర్ ,మే 10 , సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కౌటాల మండలం, కన్నెపల్లి గ్రామ యువతకు ఆ గ్రామ మాలి సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు మోర్లె పాండురంగ్ క్రీడా ప్రోత్సాహకంగా వాలీబాల్ కిట్లు మరియు క్రికెట్ కిట్ను శుక్రవారం బహుమతిగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా శారీరక ధృడత్వంతో పాటు, మానసిక ఉల్లాసం కలుగుతుంది. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయి. మా గ్రామ యువత ఎంతో ప్రతిభావంతం. వారికి అవసరమైన వనరులు అందించడమే నా లక్ష్యం" అని అన్నారు.గ్రామ యువతకు ఈ విధంగా క్రీడా కిట్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మోర్లె పాండురంగ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే విధంగా ప్రతి గ్రామంలో యువతకు ప్రోత్సాహం లభించాలని వారు అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నెపెల్లి గ్రామ ప్రజలు, గ్రామ పటేళ్లు గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఐక్యత చాటాలి : బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు సంజయ్ కుమార్

**జన్నారం, మే 10, సూర్య మేజర్ న్యూస్ :**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంతా సంఘటితంగా, సమైక్యంగా ఉంటూ సత్తా చాటాలని అప్పుడే బీసీలు



అంటే అందరికీ తెలుస్తుంది అని బీసీ ఆజాద్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. ఈనెల 5న ఆసిఫాబాద్ జిల్లా వాంకిడిలో ప్రారంభమైన బీసీల మేలుకొలుపు యాత్ర కెరమెరి, జైనూర్, ఉట్నూర్ మీదుగా ఆదిలాబాద్, బోథ్ , ఇచ్చోడ, నిర్మల్ మీదుగా బైంసా వెళ్లి అక్కడి నుంచి ఖానాపూర్ మీదుగా శనివారం సాయంత్రం జన్నారం మండల కేంద్రానికి చేరుకుంది. జన్నారంలో బీసీ సంఘం నాయకులు మేల్కొల్పు యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. జ్యోతి ఫంక్షన్ హాల్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ తెలంగాణ తల్లి, జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ కుమార్, చాపర్తి కుమార్ గాడిగే లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికంగా బీసీ కులస్తులే ఉన్నారని బీసీలంతా ఏకమైతే ఏదైనా సాధించవచ్చని ఆ దిశగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ముందుకు సాగాలన్నారు. పార్టీలకతీతంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. ఈ యాత్రలో స్థానిక నాయకులు కోడూరు చంద్రయ్య, కాసెట్టి లక్ష్మణ్, శ్రీరాముల గంగాధర్, మూల భాస్కర్ గౌడ్, కడార్ల నరసయ్య, సతీష్ గౌడ్, వోల్లాల నర్సాగౌడ్, గోపి సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్, గుడ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ నాయకపోడు హక్కులను సాధించుకోవాలి - ఆదివాసి నాయకుడు హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు మారినేని భూమేష్

**జన్నారం, మే 10, సూర్య మేజర్ న్యూస్ :**

కలిసికట్టుగా ఆదివాసి నాయకుడు హక్కులను సాధించుకోవాలని అప్పుడే తమ సత్తా ఏంటో తెలుస్తుందని ఆదివాసీ నాయకుడు హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు మారినేని భూమేష్ అన్నారు. ఆదివాసీ హక్కుల సాధన కోసం పోరాటం చేసి అసువులు బాసిన మద్ది



రామచందర్ 25వ వర్ధంతి సందర్భంగా జన్నారం మండలం తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన రామ్ చందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవిష్కరించారు ఆదివాసి గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభలో మాట్లాడుతూ మద్ది రామచందర్ నాయక పోడు కులస్తుల కోసం జీవితాన్ని త్యాగం చేశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. కులానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న మాట్లాడుతూ ఆదివాసీ నాయకపోడు యువత ప్రతి ఒక్కరు చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకపోడు హక్కుల పరిరక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి భీమిని సంజీవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆర దుబ్బరాజం, సాదం బాపన్న, సాదం చిన్నన్న, జితేందర్, యూత్ అధ్యక్షులు అసునూరు వెంకయ్య, ప్రధాన కార్యదర్శి పిట్టల పోచన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలి - బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్

**కడెం,మే 10, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి పల్లెలో బీసీల జెండాను ఎగరవేస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. శనివారం బీసీ ఆజాద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ మేలు కొలుపు యాత్ర కడెం మండల కేంద్రానికి చేరుకుంది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు



మాట్లాడారు ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నుండి గద్వాల జిల్లా అలంపూర్ వరకు ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42 శాతం రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని దేశవ్యాప్తంగా కులగన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్య ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంతా వాటా నినాదంతో బీసీ మేల్కొలుపు రథయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం బీసీల అభివృద్ధికి సంక్షేమానికి ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సుంకేట పోశెట్టి,చాపర్తి కుమార్, స్థానిక బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడు, ఆయన చూపిన మార్గంలోనే మనమూ నడవాలి

### - జిల్లా కేంద్రంలో మద్ది రామచందర్ వర్ధంతి - ప్రత్యేక స్మృతిసభ

**నిర్మల్ మే 10, సూర్య మేజర్ న్యూస్.**

ఆదివాసి ఉద్యమానికి మార్గదర్శకుడు, నిస్వార్థంగా సమాజానికి సేవ





చేసిన మహానేత ముద్దుబిడ్డ మద్ది రామచందర్ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక స్మృతిసభ నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ఉద్యోగ సంఘం అధ్యక్షులు రవికుమార్ రామచందర్ జీవిత విశేషాలు తెలిపారు, ప్రధాన కార్యదర్శి అనుగొండ సత్యనారాయణ మాట్లాడుతూ, రామచందర్ ఆదివాసుల హక్కుల కోసం తన జీవితాన్ని అర్పించిన మహాత్ముడు. ఆయన చూపిన మార్గంలోనే మనమూ నడవాలి, అని పేర్కొన్నారు. కోశాధికారి గుండంపల్లి సాయన్న మాట్లాడుతూ, ఆయన పోరాటం వల్లే ప్రభుత్వ విధానాల్లో మార్పులు వచ్చాయి. యువతరం ఆయన ఆశయాలను అనుసరించాలి, అని తెలిపారు.సంఘ సభ్యులు దాసరి రమేష్, కస్తూరి భీమేశ్వర్, కాల శంకర్, చుంచు పోశెట్టి, అర్జున్ లింగన్న, సూరిళ్ల బాపయలు తదితరులు పాల్గొని రామచందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఆదివాసి ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచందర్ జీవితం, త్యాగాలపై ఒక ఫోటో ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేయబడింది. అనంతరం భోజన ప్రదానం కార్యక్రమం నిర్వహించబడింది.అన్ని వర్గాల నుంచి అభినందనలు అందుకున్న ఈ కార్యక్రమం, ఆదివాసి సమాజాన్ని చైతన్యవంతం చేసిన ఘట్టంగా నిలిచింది.

## నిజాయితీ చాటుకున్న నిర్మల్ ఆర్టీసీ కండక్టర్.

**నిర్మల్ మే 10, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ నుండి శంషాబాద్ వెళ్లే రాజధాని ఏసీ బస్సులో సౌదీ కంపెనీకి చెందిన లాప్ టాప్‌ను మరిచిపోయి ఫ్లైట్ ఎక్కి సౌదీ అరేబియా వెళ్లిపోయాడు ఆర్మూర్‌కు చెందిన శ్రీనివాస్ అనే ప్రయాణికుడు.రిజర్వేషన్ చార్ట్ ఆధారంగా అతని పేరు ఫోన్ నంబర్ కనుక్కొని పోన్ చేసి తిరుగు ప్రయాణంలో ఆర్మూర్ బస్టాండ్ లో స్టేషన్ మేనేజర్ నారాయణ,గోపి సమక్షమంలో ప్రయాణికుడి కుటుంబ సభ్యులకు లాప్‌టాప్ ను అందచేయడం జరిగింది.నిజాయితీగా విలువైన లాప్ టాప్ ను భద్రంగా కుటుంబసభ్యులకు అప్పగించిన కండక్టర్ ఉదయ్(851850)ను డిపోమేనేజర్ కే. పండరి అభినందించారు.



## రెండు రోజులు జొన్నల కొనుగోలు బందు - సిఇ ఓ భూషణ్.

**నేరడిగొండ మే 10 సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పిఎసిఎస్ నేరడిగొండ జొన్నల కొనుగోలు కేంద్రంలో ఈనెల 11 వ తారీకు నుంచి 13వ తారీకు వరకు జొన్నలకు నిలుపు వేయబడునని సీఈఓ భూషణ్ తెలిపారు . అధిక మొత్తంలో జొన్నలు ఉన్నాయని వాతావరణ అనుకూలించకపోవడంతో జొన్నల కొనుగోలు నిలిపివేయడం జరిగిందని తెలిపారు. 14వ తారీకు( బుధవారం) నుండి యధావిధిగా జొన్నల కొలువలు జరుగుతాయని రైతులు గమనించాలని ఆయన తెలిపారు.

## అమర జవానుకు నివాళులర్పించిన వాకర్స్.

**కాగజ్నగర్, మే 10, సూర్య మేజర్ న్యూస్:**



కాగజ్ నగర్ పట్టణంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎస్పిఎం గ్రౌండ్‌లో వాకింగ్ చేస్తున్న వాకర్స్ అందరూ కలిసికట్టుగా భారతదేశం, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో మెరుపు దాడికి గురై అమరుడైన మురళి నాయక్‌కు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికే ముప్పుగా మారి ఉగ్రవాదులను ఉసిగొల్పుతూ అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్న పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను అంతం చేయాలని, అందుకు భారత దేశ పౌరులుగా దేశానికి భారత త్రివిధ దళ సైనికులకు మద్దతు తెలుపుతున్నామని ఈ పోరాటంలో భారత్ విజయం సాధించాలని వారు దేవుడిని ప్రార్థిస్తూ దేశ రక్షణ కొరకు ప్రాణాలర్పిస్తున్న ఆర్మీ జవాన్లకు నివాళులు అర్పించి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ ముంజం ఆనంద్ కుమార్, ములకల సుభాష్, బోడేకర్ రాము, మధుకర్ ,రమేష్, శ్రీనివాస్ ,రామచందర్ ,తాజ్ ,మోయిన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి. డిసిసి అధ్యక్షులు కొక్కిరాల. విశ్వ ప్రసాద్.

**కాగజ్నగర్, మే 10, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చెయ్యాలని కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు అన్నారు.పార్టీ ఆదేశాల మేరకు శనివారం ఆసిఫాబాద్ మండల రహపల్లి,బూరుగుడా గ్రామపంచాయతీ లో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మసాదే చరణ్, జిల్లా యూత్ అధ్యక్షులు గుండా శ్యామ్. మాజీ ఎంపీటీసీ మేకర్తి శ్రీనివాస్, పిడుగు తిరుపతి, పెద్దపల్లి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే

**కాగజ్నగర్, మే 10, సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాగజ్ నగర్ పట్టణం సుభాష్ కాలానీకి చెందిన అఫ్సర్ ఉన్నీసా ను, చింతలమానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన ఎల్ములే సంతోష్ ను శనివారం పరామర్శించి, డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.






## మృతదేహన్ని త్వరలో ఇండియాకు రప్పించేందుకు చర్యలు

**సారంగాపూర్,ఏప్రిల్ 11,సూర్య మేజర్ న్యూస్**

దుబాయిలో అకస్మాత్తుగా గుండెపోటుతో గురువారం మృతి చెందిన మండలంలోని మలక్ చించోలి గ్రామానికి చెందిన దేవన్న మృతదేహాన్ని త్వరలో ఇండియాకు రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నారై అడ్వైజరీ కమిటీ మెంబర్ పరికిపండ్ల స్వదేశ్ తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు దేవన్నకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించారని వారు అందించిన సమాచారాన్ని మెయిల్ ద్వారా దుబాయ్ ఎంబసీకి పంపించడం జరిగిందని త్వరలోనే ఇండియాకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని,కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన తెలిపారు.

## ప్రజల కష్టాలు తీరుస్తున్న
# ఎంపీడీవో కోట ప్రసాద్

**కాగజ్నగర్, మే 10, సూర్య మేజర్ న్యూస్:**
కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో శనివారం ఎంపీడీవో కోట ప్రసాద్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ పర్యటనలో పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ పరిధిలోగల పాత చెక్ పోస్టు నుండి క్రాస్






రోడ్ వెల్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పై నీరు నిలిచి ఉండటం గమనించి కచ్చా నాళి త్రవ్వించి నీరు నాళీలో వెల్లే విధంగా చేయడం జరిగింది. ప్రధాన రహదారి నుండి బంధన్ ఫంక్షన్ హాలు వెల్లు దారిలో పైపు వేయించడం జరిగింది. .అంతే కాకుండా చుట్టు ప్రక్కల దుకాణాల ముందు ప్లాస్టిక్ కవర్లు గమనించి యజమానులకు నోటీసులు జారీ చేయవలసిందిగా, మరియు రోడ్డుకు ఇరువైపుల ఉన్న మోటార్ సైకిల్, కార్లు వాషింగ్ దుకాణాల యజమానులకు వ్యర్థం నీరు రోడ్డు పైకి రాకుండా ఇంకుడు గుంతలు నిర్వహించుకునే విధంగా లేదా పైపు ద్వారా నాలీకి వెల్లే విధంగా చూసుకోవాలని నోటీసు జారీ చేయవలసిందిగా కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీల్,బంధన్ ఫంక్షన్ హాలు యజమాని ముస్తఫా అలీ ఉన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**లక్షెట్టీపేట్,10మే,సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల నియోజకవర్గం లక్షెట్టీపేట్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ హాస్పిటల్ భవనాన్ని పరిశీలించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సంబంధిత అధికారులకు పలు సూచనలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### యుద్ధ వాతావరణ నేపథ్యంలో
# జిల్లాలో పోలీసుల నిఘా

**- పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు**
**- ప్రజల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుంది**
**- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**
దేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని, ప్రజల రక్షణకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రధాన బస్టాండ్లు,రైల్వే స్టేషన్,ప్రధాన రహదారులలో, రద్దీ గల ప్రాంతాలలో, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్‌తో, ప్రత్యేక బలగాలతో ముమ్మర తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉదయం, సాయంత్రం వాహనాల తనిఖీ, అనుమానస్పద వ్యక్తులను గుర్తించి, విచారించటం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి,



ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలి. ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, దేశ భద్రత, సున్నితమైన అంశాలపై పోస్ట్ చేసే ముందు జాగ్రత వహించాలని, అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీస్ శాఖ, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలని ఎస్పీ తెలిపారు.

### ప్రజా సంఘాలతో కలిసి
# బి.ఎడ్ కాలేజీ విద్యార్థుల ఆందోళన

**కాగజ్నగర్ ,మే 10 ,సూర్య మేజర్ న్యూస్:**
కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ పట్టణ శివారులో గల బి.ఎడ్ కళాశాల యాజమాన్యం గతం నుంచి నేటి వరకు రాజేంద్రప్రసాద్ బిఎడ్ కాలేజ్ విద్యను వ్యాపారం చేయడానికి నెలకొల్ప బడింది. అమాయక దళిత గిరిజన విద్యార్థులకు అందించాల్సిన విద్యా సంస్థ కేవలం డబ్బుల కోసమే అదొక విద్యా సంస్థ స్థాపించబడిందని అక్కడి విద్యార్థులు చేస్తున్నటువంటి ఆందోళన పోరాటాలు చూస్తే నిజమే అనిపిస్తుంది.



బీఈడీ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలి అంటే డబ్బులు చెల్లించాల్సిందే లేకుంటే మీ జీవితాలు నాశనం చేస్తామని అక్కడి యాజమాన్యం, ప్రిన్సిపాల్ ,సిబ్బంది భయభ్రాంతులకు గురిచేయడం జరిగింది. గతంలో జిల్లా కలెక్టర్‌కి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు కానీ వారు స్పందించకపోవడంతో కళాశాల ముందు విద్యార్థులతో కలిసి ప్రజాసంఘాలు ఆందోళన కార్యక్రమం




నిర్వహించాము, అయినా కానీ కళాశాల యాజమాన్యం మళ్లీ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా హాజరు శాతం పేరుతో డబ్బులు ఇవ్వాలని లేకుంటే పర్సనల్గా కలవాలని అసభ్యకరమైన మాటలు ప్రిన్సిపాల్ మాట్లాడుతున్నరని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఆ కళాశాల యాజమాన్యంపై కేసులు పెట్టి కళాశాలను మూసివేయాల్సిందిగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డిమాండ్ చేసింది.

## న్యాయవాదులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- క్రమశిక్షణ ఉంటేనే వృత్తిలో విజయం**
**- శిక్షణ తరగతుల్లో ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకరరావు**



**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్ :** దేశంలో, న్యాయవ్యవస్థలో రోజూ అనేక కొత్త చట్టాలు వస్తున్నాయని, వాటి పట్ల న్యాయవాదులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, అలా ఉంటేనే వృత్తిలో విజయం సాధించడం జరుగుతుందని, న్యాయవాదులకు క్రమ శిక్షణ కూడా చాలా ముఖ్యం అని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకరరావు అన్నారు. శనివారం మంచిర్యాలలోనీ సుచిత్ర ఇన్ హొటల్లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రెండు రోజులు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి న్యాయవాదికి క్రమ శిక్షణ ముఖ్యం అన్నారు. చట్టాలపై అవగాహన లేకుండా వృత్తిలో విజయం సాధించలేరనీ తెలిపారు. బెంచ్ అండ్ బార్ రిలేషన్ నేర్చుకోవాలని అన్నారు. సామాజిక బాధ్యతతో న్యాయవాదులు కక్షిదారులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు,బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల ఏమాజి, జాడి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి శైలజ, వేణుగోపాల్ రావు, రమేష్ మక్కడ్, ఎం. శ్రీనివాస్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్,కార్యదర్శి మురళి,సీనియర్ న్యాయవాదులు రాజన్న, చిట్ల రమేష్, రాజేష్ గౌడ్, రవీందర్ రావు, రవీందర్, భుజంగరావు, గంగయ్య, వివిధ జిల్లాల నుండి 400 మంది న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా ప్రారంభమయిన ఆర్ ఆర్ మెమోరియల్
# ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలు

**రామకృష్ణాపూర్, మే 10, సూర్య మేజర్ న్యూస్.**
ఆర్ఆర్ మెమోరియల్ ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలు సింగరేణి రాగూర్ స్టేడియంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.



మందమర్రి ఏరియా జిఎం దేవేందర్, సీఐ శశిధర్ రెడ్డి, క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. యువత గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు మందుకు, ఇతర చెడు అలవాట్లకు బానిస కాకూడదని సూచించారు. పట్టణ, గ్రామీణ స్థాయిలో ఉన్న యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ,




అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అలాగే క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారికి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని క్రీడలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా నుండి తరలి వచ్చిన క్రీడాకారులను అభినందించి పోటీలను ప్రారంభించారు. మొదటి మ్యాచ్ లో తాళ్ల గురిజాల మామిడిగూడ జట్లు పోటీల్లో తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రాజశేఖర్, వసుధ హాస్పిటల్ చైర్మెన్ ప్రశాంత్, క్రీడా కో ఆర్డినేటర్ శివ, పిఈటిలు దుబ్బ శ్రీనివాస్, బెల్లం శ్రీనివాస్, కుమార్, రంజిత్, ఈశ్వర చారి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు గాండ్ల సమ్మయ్య, విద్యాసాగర్ రెడ్డి సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

